క్లుప్తంగా

రేపు వాహనాల వేలం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 45 ద్విచక్ర వాహనాలను ఈనెల 12వ స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు అదే ముందస్తుగా దరావత్ రుసుము చెల్లించాలని కోరారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఊద్పుగంటి సుబ్బారావు



హుజూర్‌నగర్‌రూరల్ : టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన ఊద్పుగంటి సుబ్బారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానికంగా సుబ్బారావు మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయాలు నిర్మించుకోవాలి



ముడుపు చెల్లింపు కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ఎన్ ప్రసాద్, గౌడ కులస్తులు

కోదాడరూరల్ : గౌడ కులస్తులు ఐక్యంగా ఉంటూ అన్ని గ్రామాల్లో కంఠమహేశ్వరస్వామి సురమాంబ ఆలయాలను నిర్మించుకోవాలని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని గణపవరంలో కంఠమహేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా మంగళవారం ముడుపుల చెల్లింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్ల సీతరాంరెడ్డి, నారపురెడ్డి, సుమన్‌రెడ్డి, వరహాలరెడ్డి, కారింగుల నరేష్‌గౌడ్, వి.గుర్వయ్యగౌడ్, కాసాని శ్రీనుగౌడ్, కుల పెద్దలు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్ స్థలం ఆక్రమిస్తే ఊరుకోం

నేరేడుచర్ల : మండలంలోని పత్తేపురం గ్రామ శివారులో గల అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌కు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని అంబేద్కర్ యూత్ నాయకులు తెలిపారు. మంగళవారం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ స్థలంలో బోర్డు ఏర్పాటు చేసి మాట్లాడారు. కమ్యూనిటీ హాల్ స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మచ్చ గురుమూర్తి, మచ్చ పెద్ద శ్రీను, నగేష్, మారయ్య, సతీష్, వెంకటేష్, ఉపేందర్, కరుణాకర్, అజయ్, సుధాకర్, సైదులు తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

హుజూర్‌నగర్ : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రాయిరాల స్వర్ణ హెచ్చరించారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు, ఎరువుల నిల్వలను పరిశీలించి మాట్లాడారు. ప్రతి దుకాణదారుడు కొనుగోలుదారులు, విత్తనాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు ఏఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

వేంకటేశ్వరస్వామికి వెండి ఆభరణాలు బహూకరణ

గరిడేపల్లి : మండలంలోని అప్పన్నపేట గ్రామంలో బుధవారం పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం సందర్భంగా స్వామివారికి మంగళవారం దాతలు ఆభరణాలు బహూకరించారు. గ్రామానికి చెందిన బొమ్మరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సౌజన్య దంపతులు రూ. 26వేల విలువ గల వెండి పాదాలు అందజేశారు. గరిడేపల్లికి చెందిన పెండెం శ్రీనివాస్‌గౌడ్- సుజాత దంపతులు రూ. 32వేలు విలువ గల వెండి కిరీటాలు అందజేశారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన కుక్కడపు రామ్మూర్తి- నాగమణి దంపతులు రూ. 58 వేల విలువ గల వెండి ఆభరణాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు నరసింహాచార్యులు తెలిపారు. బుధవారం స్వామివారి కల్యాణానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కుక్కల బెడద నియంత్రించాలని వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో కుక్కల బెడదను నియంత్రించాలని కోరుతూ మంగళవారం బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, నాగయ్య, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఏడేళ్లైనా అసంపూర్తిగానే..

నిలిచిన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు

- శిథిలావస్థకు చేరిన అద్దె ఇంట్లో కార్యాలయం నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది



అసంపూర్తిగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నూతన భవనం

కోదాడరూరల్ : ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు కోదాడలో సొంత భవనం కరువైంది. అదె ఇంట్లో కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఆ అద్దె ఇల్లు కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో పాత ఇంట్లోనే బిక్కుబిక్కుమంటూ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. సొంత భవనం నిర్మిస్తున్నా ఏడేళ్లుగా పనులు పూర్తి కావడం లేదు.

2018లో పనులు ప్రారంభం..

పట్టణ పరిధిలోని కేఎల్ఆర్ కాలనీ వద్ద రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించారు. 2018లో పోలీస్ శాఖ నుంచి మంజూరైన రూ.42 లక్షల వ్యయంతో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించిన తర్వాత రెండు నెలల్లో కాంట్రాక్టర్ బేస్‌మెంట్ పూర్తి చేశాడు. ఆ తర్వాత బిల్లులు రాక ఆరేళ్ల వరకు పనులు నిలిచిపోయాయి. ఆరు నెలల కిందట తిరిగి పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ స్లాబు వేసి గోడలు కట్టి మిగతా పనులు చేయకుండా మళ్లీ వదిలేసాడు.



శిథిలావస్థకు చేరిన అద్దె ఇంట్లో కొనసాగుతున్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్

ఖాళీ చేయాలని యజమాని ఒత్తిడి !

పట్టణంలోని రాంరెడ్డిపాలెం రోడ్డులో ఓ పెంకుటిల్లును ఎక్సైజ్ అధికారులు అద్దెకు తీసుకొని గత 15 ఏళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆ ఇల్లు పెంకులు కింద ఉన్నటువంటి చెక్కలు (రిఫర్) మొత్తం చెదలు పట్టి కిందపడుతున్నాయి. ఏ క్షణానైన కూలేందుకు సిద్ధంగా ఉన్నట్లుంది. ఇటీవల అధికారులు విధుల్లో ఉన్న సమయంలోనే పలు చోట్ల ఇంటి చెక్కలు ఊడి కిందపడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అలాగే అక్కడ సిబ్బందికి, స్టేషన్ పనులు నిమిత్తం వచ్చిన వారికి కూడా సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మహిళ సిబ్బందికి బాత్‌రూంలు, పలు కేసుల్లో తీసుకొచ్చిన నిందితులను ఉంచేందుకు లాకప్ రూంలు కూడా లేవు. ఇదిలా ఉండగా అద్దె సరిపోకనో ఏమో కానీ ఇంటిని ఖాళీ చేయాలని ఇంటి యజామాని కొంత కాలంగా సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బంది కోరుతున్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



ఎక్సైజ్ నూతన భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ త్వరితగతిన పూర్తి చేసి అప్పగించాలి. ప్రస్తుతం ఉంటున్న అద్దె భవ నం శిథిలావస్థకు చేరి ఏక్షణంలో కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఆ ఇంటి యజమాని ఇంటిని ఖాళీ చేయాలని అంటున్నాడు.

– ఎం.శంకర్, ఎక్సైజ్ సీఐ, కోదాడ

‘ఉపాధి’లో అవకతవకలు జరిగితే చర్యలు

- డీఆర్‌డీఏ ఏపీడీ శిరీష



ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరంలో ఏపీడీ శిరీష, అధికారులు

చిలుకూరు : ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ ఏపీడీ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శిరీష అన్నారు. చిలుకూరు మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై మంగళవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో నిర్వహించిన సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క కూలీకి 100 రోజుల పని దినాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉపాధి హామీ పనులపై గ్రామాల వారీగా నిర్వహించిన సోషల్ ఆడిట్‌పై సమీక్ష నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో చేసిన పనులకు మస్టర్లు లేనట్లు ఆడిట్‌లో తేలడంతో డబ్బులు రికవరీ చేయాలని ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఏడాదిలో రూ.4.63 కోట్ల ఉపాధి హామీ పనులు జరగగా ఆయ గ్రామాల్లో రూ. 21 వేలు జరిమానా, రూ.1,84,968 పనులను సంబంధించి ఆధారాలు చూపించాలని లేనిచో వాటిని కూడా రికవరీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ లచ్చిరాంనాయక్, అవినీతి విజిలెన్స్ అధికారులు పద్మనాబరావు, ఆశా, క్వాలిటీ కంట్రోల్ జిల్లా అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీవో ముక్కపాటి నరసింహారావు, ఏపీఓ నిర్మల, ఈసీ ప్రసాద్, టీఏలు మాధవి, స్రవంతి, గిరిప్రసాద్, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పీ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డీఆర్‌పీలు, వీఆర్‌పీలు, ఎఫ్ఏలు, సీనియర్ మేట్లు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ విద్య



పానుగోడులో ప్రచారం చేస్తున్న నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు

నేరేడుచర్ల : ప్రభుత్వ కళాశాలల్లోనే కార్పొరేట్ కళాశాలల స్థాయిలో విద్య అందుతుందని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం మేడారం, గరిడేపల్లి మండలం పానుగోడు, గడ్డిపల్లి, పాలకవీడు మండలం జాన్‌పహాడ్ తదితర గ్రామాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, శ్రీనివాస్, గణేష్, ప్రణీతి, అంజయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు ఆటపాటలతో చదువు



హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ బడిబాటలో పాల్గొన్న సీడీపీఓ వెంకటలక్ష్మి, టీచర్లు, తదితరులు

హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో చదువు, నాణ్యమైన భోజనం అందుతుందని సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని 11వ వార్డు హరిజనవాడలో అమ్మ మాట – అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోమమ్మ, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డ్ ఆఫీసర్ గోపి, అంగన్‌వాడీ టీచర్లు మీసాల నాగమణి, ఆకుల రజని, గోవర్ధని, ఇట్టిమల్ల రేణుక, అక్కమ్మ, సంఘబంధం సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

అమ్మ మాట, అంగన్‌వాడీ బడిబాట

మునగాల : మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బెజవాడ సరిత కోరారు. ‘అమ్మమాట- అంగన్‌వాడీ బడిబాట’ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బరాఖత్‌గూడెంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవరం శ్వేత, వీఏఓ మాదాసు భాగ్యమ్మ, ఆశావర్కర్లు బోనాల లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు కాలె సునీత, షేక్ పఠాన, గ్యార సుధారాణి, షేక్ హామీదా బేగమ్, అంగన్‌వాడీ హెల్పర్లు, ఏఎల్ఎం ఎస్‌సీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–2007 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 18 ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాల నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ హెచ్ఎం హుస్సేన్, పూర్వ ఉపాధ్యాయులు రాంరెడ్డి, నర్సకుమారి, శైలజ, వెంకటేశ్వర్లు, జానీబేగం, రషీద్‌ఖాన్, శాస్త్రి, సైదులు, శ్రీను, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత తప్పనిసరి



మునగాలలో శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

మునగాల : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో తప్పనిసరిగా నాణ్యత పాటించాలని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు, శానిటేషన్ వర్కర్లకు మంగళవారం మునగాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ముకుందాపురం, నేలమర్రి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామమూర్తి, డి.రవికుమార్, సీఆర్‌పీలు రాజేంద్రప్రసాద్, కోటేశ్వరరావు, ఎంఐఎస్ రాంబాబు, ఎల్‌డీపీ ప్రసాద్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ

అనంతగిరి : విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని శాంతినగర్ పాఠశాల హెచ్ఎం పురుషోత్తమ్ అన్నారు. మండలంలోని శాంతినగర్, త్రిపురవరం కాంప్లెక్స్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. త్రిపురవరం జిల్లా పరిషత్ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, హెచ్ఎంలు తలసాని శేఖర్, పందిరి సుజాత, వీరారెడ్డి, అశోక్‌రెడ్డి, షేక్ సలీమా, భావసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

నడిగూడెం : పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సర్వీస్ పర్సన్లకు మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రీసోర్సు పర్సన్ చంద్రారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్‌లు శ్రీనివాసరావు, పద్మావతి, సీఆర్‌పీలు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, బండారు గోవర్ధన్ పాల్గొన్నారు.

పాఠశాలల పరిశుభ్రతపై అవగాహన

అనంతగిరి : ప్రభుత్వ పాఠశాల్లో పని చేస్తున్న స్కావెంజర్లకు మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆర్‌పీ వి.రమేష్, మాధవి, అనురాధ, స్కావెంజర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

గరిడేపల్లి : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈవో చత్రునాయక్ అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాళ్లు, ప్రత్యేక అధికారులు, మధ్యాహ్న భోజన కార్మికులకు, పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సువర్ణ, నాగమణి, రవీందర్‌రెడ్డి, దయాకర్, నర్సకుమారి, గోవిందు, రామారావు, హైమావతి, వెంకట్‌రెడ్డి, బాలస్వామి, వీరస్వామి పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

మునగాల : ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని మండల అభివృద్ధి అధికారి రమేష్‌దీనదయాళ్ కోరారు. మంగళవారం తాడువాయిలో వైద్యారోగ్య, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గత ఏడాది గ్రామంలో వ్యాపించిన అంటు రోగాలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్, పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ వైష్ణవి, సూపర్‌వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఏఎన్ఎం సుచరిత, ఎంపీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శులు రామ్‌నాయక్, సైదులు, జ్యోతి, చంద్రశేఖర్, ఆశావర్కర్లు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

భూభారతితో భూసమస్యలు పరిష్కారం

- అదనపు కలెక్టర్ రాంబాబు



అనంతగిరి : త్రిపురవరంలో రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



పాలకవీడు : గుండ్లపహాడ్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్

అనంతగిరి : భూభారతితో భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించి మాట్లాడారు. రాంగ్ మ్యుటేషన్ వంటి భూ సమస్యల పరిష్కారానికి గతంలో కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆర్డీఓ, తహసీల్దార్‌లకు అప్పీలు చేసుకుంటే పరిష్కరిస్తారని తెలిపారు. పౌతి, భాగాల పంపిణీ, పెండింగ్ మ్యుటేషన్లు సైతం ఆర్డీఓ, తహసీల్దార్ పరిధిలోనే పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ కె.హిమబిందు, ఆర్ఐ వెంకటనగేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సదస్సులతో భూసమస్యలు పరిష్కారం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : రెవెన్యూ సదస్సులతో భూసమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం చింతలపాలెం మండలంలోని చింతిర్యాల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా, రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై 350 దరఖాస్తులు అందజేశారు. తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐలు వాసుదేవరావు, ఆత్రేయ, రెవెన్యూ సిబ్బంది, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

పాలకవీడు : భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏండ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామంలో 252 మంది రైతులు వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు. సదస్సులో తహసీల్దార్ కమలాకర్, ఆర్ఐ సైదా, సీనియర్ అసిస్టెంట్ సుహాసిని సిబ్బంది పాల్గొన్నారు.

మోతె మండలంలో..

మోతె : భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాదవ్ అన్నారు. మంగళవారం మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం, రాఘవాపురం గ్రామాల్లో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ ఎం.వెంకన్న మాట్లాడుతూ రాఘవాపురంలో జరిగిన సదస్సులో 94 దరఖాస్తులు, మామిళ్లగూడెంలో 117 దరఖాస్తులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాచవరంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : భూభారతి రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మండడి నాగార్జునరెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగడ్డ ఆవాస గ్రామం మాచవరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్‌తో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్ఐ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ మట్టయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాగమ్మ, విజయలక్ష్మి, రికార్డు అసిస్టెంట్, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గుడిబండలో..

కోదాడరూరల్ : రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ వాజిద్‌అలీ అన్నారు. మంగళవారం గుడిబండలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి, ఎరగాని రాధాకృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్ : చింతిర్యాలలో రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు



మోతె : రాఘవాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ వేణుమాదవ్, తహసీల్దార్

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

నేరేడుచర్ల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 9వ వార్డులో తడి, పొడి చెత్త, ఎరువు తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు, ప్రజా సంఘాలు తదితరులు ఉన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



లింగగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియాపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నూర్జహాన్, సూపర్‌వైజర్ పద్మ, హెచ్ఏలు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

గరిడేపల్లి : గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి నరేష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గారకుంట తండాలో నిర్వహించిన విలేజ్ హెల్త్ శానిటేషన్, న్యూట్రిషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్ అక్షయ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సెక్రటరి రమ్య, ఏఎన్ఎం విజయ, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చన



బూరుగడ్డలో పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి, గోపాలపురంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయాల్లో ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళాలతో సహస్ర నామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో బూరుగడ్డ ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈవోలు ఎంపి లక్ష్మణరావు, చలపతి, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, అలహరి నర్సింహచార్యులు, అన్వేష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆరోగ్య బీమా, వైద్య సదుపాయం కల్పించాలి

హుజూర్‌నగర్ : ప్రైవేట్ టీచర్లకు ఆరోగ్య బీమా, వైద్య సదుపాయం కల్పించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె.నరసింహారావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం నాయకులు శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, ప్రియాంక, తేజస్వి, రమాదేవి, సబీనా పాల్గొన్నారు.

వార్డు అధ్యక్షుడి నియామకం

హుజూర్‌నగర్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్‌నగర్‌లోని 21వ వార్డు అధ్యక్షుడిగా కర్నే కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు మంగళవారం పట్టణంలోని బీసీ భవన్‌లో ఆయనకు నియామకపత్రం అందజేశారు. సంఘం నాయకులు బి.గోవిందరావు, జి.దీప, నరసింహచారి, అశోక్, బ్రహ్మాచారి, బి.నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఇందిరమ్మ, శ్రీనివాస్‌గౌడ్, అనీఫ్, శివ, లక్ష్మణ్, సుధాకర్, శేఖర్, మధు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మోతె : మండలంలోని కూడలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య వీరు తండ్రి భూక్య తావుర్యా (85) మంగళవారం వృద్ధాప్యంతో మరణించారు. తావుర్యా మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మోతె మాజీ ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాతృనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ చిన వెంకటరెడ్డి, నూకల మధుసూదన్‌రెడ్డి, యలమంచి, ప్రభాకర్‌రావు, చారి, బొడ్డు సాలయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

మునగాల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆంతాని వెంకయ్య(55) అనారోగ్యంతో మృతి చెందాడు. పేద వర్గానికి చెందిన వెంకయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రెండు క్వింటాళ్ల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చింతకాయల నాగరాజు, లంజేపల్లి శ్రీనివాస్, పంది జాన్, శెట్టి గిరి, ఎం డి.రషీద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని సుందరయ్య నగర్‌కు చెందిన కె.లక్ష్మయ్య ఏడాది క్రితం అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు మంగళవారం అతని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, సభ్యులు, వి.కృష్ణ, పి.శివశంకర్, జి.అనిల్, సంపత్‌కుమార్, ములకలపల్లి రాంబాబు, రఫీ తదితరులు పాల్గొన్నారు.